***Flyer 'Unterricht in der Herkunftssprache: Ein Gewinn!'*** *Übersetzung Telugu*

మీరు ద్విభాషీయులా? **అయితే మాతృ భాషను నేర్చుకునే మహత్తర అవకాశం..మీకోసం!**

జర్మన్ భాష కాకుండా మీ ఇంట్లో వేరే మీ సొంతదైనా ఏ భాషైనా మాట్లాడుతున్నారా, అయితే మీ కోసమే ఈ చక్కని అవకాశం. మాతృభాషపై పట్టు సాధించే పిల్లలు జర్మన్ భాషతో పాటు ఇతర బాషలు కూడా సులభంగా అభ్యసించగలుగుతారు. మీ మాతృభాష, సంస్కృతులపై మీకు మమకారాన్ని కలిగించి, భాషపై సాధికారత పెంచే తరగతులను నిర్వహించాలన్న ఆలోచన మాది.

**36 భాషల్లో తరగతుల నిర్వహణ *HSK Basel-Stadt and Basel-Landschaft* ద్వారా జరుగుతోంది.**

## ఒక భాష, రెండు భాషలు, బహు భాషలు!

మాతృభాష పై పట్టు కలిగి ఉన్న విద్యార్థులు సహజంగానే ఇతర భాషలను సులభంగా అభ్యసించగలుగుతారు. ఇది శాస్త్రీయంగా నిరూపితమైనది. ప్రతీరోజూ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అనుభవంలో ఉన్నదే. ***HSK*** తరగతులు (మాతృభాష మరియు సంస్కృతి) మీకు మరిన్ని లాభాలు కలిగిస్తాయి.

## విద్యార్థికి కలిగే లాభాలు!

- పిల్లలకు తమ మాతృభాష మాట్లాడే ఇతర విద్యార్థులను కలుసుకోగలుగుతారు.
- తమ భాషా నైపుణ్యాల ద్వారా పిల్లలు తమ స్నేహితులకు, బంధువులకు దగ్గరవుతారు.
- మాతృభాషా సామర్థ్యాలు పెరిగిన విద్యార్థులు తమ స్వదేశం వెళ్ళినపుడు విదేశీయుల్లా కాకుండా స్వదేశీయులు గానే గుర్తింపు పొందుతారు.
- విభిన్న సంస్కృతులు, విలువలు, భావజాలాలు అలవడతాయి.
- తమ విజయాలకు తనే గర్వించే స్థితిలో నిలబడతారు.
- ఇవన్నీ విద్యార్థి భావిజీవితంలో నిలదొక్కుకోడానికి ఉపయోగపడతాయి.

## బోధించేది ఏమిటి?

పిల్లలు తమ మాతృభాషను అర్థం చేసుకుంటారు. మాట్లాడడం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను పెంపొందిచుకుంటారు. మాతృదేశ చరిత్ర, భూగోళం, రాజకీయ వ్యవస్థ, నీతికథలు, ఆహారపు అలవాట్లు., పండగలు, సంప్రదాయాలను అవగాహన చేసుకుంటారు. హెచ్.ఎస్.కె.ఉపాధ్యాయులు అన్ని రకాల అర్హతలు, నైపుణ్యాలు కలిగిన వారు. విద్యార్థులతో మమేకమై బోధన సాగించే ఔత్సాహికులు.

## తరగతులు ఎక్కడ-ఎప్పుడు?

స్థానిక పాఠశాలల్లో వారానికి ఒక్కసారి తరగతుల నిర్వహణ జరుగుతుంది. అవకాశం ఉంటే పిల్లలు చదువుతున్న పాఠశాలల్లోనైనా లేదా సమీప పాఠశాలల్లోనైనా తరగతుల నిర్వహణ జరగవచ్చు. తరగతుల నిర్వహణ కోసం అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఆయా మాతృదేశ రాయబార కార్యాలయాలు, తల్లిదండ్రుల సంఘాలు అందిస్తున్నాయి. ఒక బాధ్యత కలిగిన తల్లిదండ్రులుగా ఇంతగొప్ప కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించడం మన విధి కూడా.

మీకు ఈ సదవకాశం అందిస్తున్న ***Basel-Stadt and Basel-Landschaft*** నుంచి 4000 మంది చిన్నారులు ఇప్పటికే నిర్వహించే తరగతుల ద్వారా శిక్షణ పొందుతున్నారు. మీ చిన్నారిని కూడా ఇందులో భాగస్వామిని చేయగలరని ఆశిస్తున్నాం.

## ఇంటి దగ్గరే మీ చిన్నారిని రూపుదిద్దడం ఎలా?

- మీ కలల్లో, మీ శ్వాసలో నిక్షిప్తమైన మీ మాతృభాషలోనే మీ చిన్నారితో సంభాషించండి. జర్మన్ భాషలో తమ ప్రతిస్పందిస్తున్నా మీరు మాత్రం మాతృభాషనే మాట్లాడించేందుకు ప్రయత్నించండి.
- మీ మాతృభాషలో కథలు చెప్పడం, గేయాలు పాడడం, పాడించడం వంటి వాటి ద్వారా మీ బిడ్డకు మాతృభాషానురక్తిని పెంపొందించండి. తనకి వచ్చిన భాషలో తనేమి చెప్పాలనుకుంటున్నాడో శ్రద్ధగా పరిశీలించండి.
- పిల్లలకు అర్థమయ్యే భాషలో ఉన్న చిన్న చిన్న పుస్తకాలు, కథలు, గేయాలతో కూడిన సి.డి.లు వారికి అందుబాటులో ఉంచండి.
- జర్మన్ లేక ఏ ఇతర భాషలను సంభాషించే పిల్లలతో సన్నిహితంగా మెలిగేలా ప్రోత్సహించండి.
- పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ***HSK*** ఉపాధ్యాయులను కూడా సంప్రదిస్తూ ఉండండి.

## *HSK* తరగతులకు పిల్లలను ఎలా పంపాలి?

**పాఠశాలల్లో వారి తరగతి ఉపాధ్యాయుల దగ్గరే నమోదు చేసుకోవచ్చు.**

## Kantonale Kontaktadressen

Daniel Aeschbach
Erziehungsdepartement Basel-Stadt I Volksschulen
Fachstelle Pädagogik
Kohlenberg 27 I Postfach I 4001 Basel
Tel. +41 (0)61 267 90 08 I daniel.aeschbach@bs.ch
www.edubs.ch/paedagogik I www.volksschulen.bs.ch

Bildungs-, Kultur- und Sportdirektion Kanton Basel-Landschaft
Amt für Volksschulen
Sekretariat
Munzachstrasse 25c, Postfach 616, 4410 Liestal
Tel. +41 (0)61 552 50 98, avs@bl.ch
www.hsk.bl.ch